క్లుప్తంగా

ఎన్‌వైకే సభ్యులను అభినందించిన మంత్రి



కిషన్‌రెడ్డితో ఎన్‌వైకే సభ్యులు

కొణిజర్ల: మేరీ దేశ్, మేరీ మిట్టీకార్యక్రమంలో భాగంగా అమరవీరుల స్మారకార్థం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కొణిజర్ల మండల నెహ్రూ యువక కేంద్రం సభ్యులు పాల్గొన్నారు. తనికెళ్లకు చెందిన అన్నారపు అశోక్ నేతృత్వాన ఢిల్లీ వెళ్లిన బృందం సభ్యులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌గాంధీ, శ్రీకాంత్, లావణ్య, సూర్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జడ్జి అరుణకుమారి

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ రాణించాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి సూచించారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం జూనియర్ కళాశాలల స్థాయి క్రీడాపోటీలకు ఆమె ప్రారంభించి మాట్లాడారు. చదువుకునే రోజుల్లో తాను రాష్ట్ర స్థాయి పోటీల్లో బహుమతులు సాధించానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, కిరణ్‌రంజని, విజయ్‌కుమార్, కృష్ణప్రసాద్, తడికమళ్ల ప్రకాశరావు, పెద్దిరెడ్డి పురుషోత్తం పాల్గొన్నారు.

రైల్వేగేట్ మూసివేత

చింతకాని: నాగులవంచ–బోనకల్ మధ్య ఉన్న 114 నంబర్ రైల్వే గేట్‌ను ఈనెల 10వ తేదీ వరకు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ట్రాక్ మరమ్మతు పనులు చేయాల్సి ఉండడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సర్పంచ్‌లకు సమాచారం ఇచ్చామని, ప్రజలు గమనించాలని సూచించారు.

నియామకం



షేక్ షాజహాన్

బోనకల్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ముష్టికుంట్లకు చెందిన షేక్ షాజహాన్ నియమితులయ్యారు. ఆయనకు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షాజహాన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

వామపక్షాల అభ్యర్థులను గెలిపించండి

కల్లూరు రూరల్: కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని విస్మరించడంతో సీపీఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తున్నందున అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం నాయకుడు మాదినేని రమేష్ కోరారు. కల్లూరు మండలం తాళ్లూరు వెంకటాపురంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకుంటామని చెప్పినా ఆలస్యం చేయడంతో సొంతంగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈసమావేశంలో నాయకులు అంజయ్య, మాదాల వెంకటేశ్వరావు, తన్నీరు కృష్ణార్జునరావు, సామినేని హన్మంతరావు, వీరభద్రం, తిగుళ్లబాబు, రేసు నాగేశ్వరావు, మోదుగు వెంకయ్య, సోమబత్తిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



తనికెళ్లలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కొణిజర్ల: అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా సాగేలా ప్రజలు సహకరించాలని వైరా ఏసీపీ రెహమాన్ కోరారు. వైరా సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు మండలంలోని తనికెళ్లలో గురువారం కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీఐ సాగర్ నాయక్, ఎస్‌ఐ జె.శంకర్‌రావుతోపాటు సీఆర్‌పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

వనంవారికిష్టాపురంలో బస్సు కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు, ప్రయాణికులు



నిరీక్షించి.. నీరసించి!

పల్లెల్లో కానరాని పల్లె వెలుగులు
- సమయానికి బస్సులు రాక అవస్థలు
- ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు
- భారంగా మారుతున్న చార్జీలు

ప్రతీ గ్రామానికి రహదారులు ఉన్నప్పటికీ గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు కానరావడం లేదు. గతంలో పల్లె వెలుగు సర్వీసులు ఉన్నా.. ప్రస్తుతం వాటిని రద్దు చేయడంతో విద్యార్థులతో పాటు ప్రయాణికులు అవస్థలు పడాల్సి వస్తోంది.బస్సు సౌకర్యం ఉన్న గ్రామాల్లో బస్సుల కోసం నిరీక్షించి నీరసించిపోతున్నారు. దీంతో గత్యంతరం లేక తమ గమ్యాలను చేరుకునేందుకు అందుబాటులో ఉన్న ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రయాణ ఖర్చులు అధికమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతీ రోజు పల్లె వెలుగు బస్సుల ద్వారా ప్రయాణించే వారు. ప్రస్తుతం వాటిని రద్దు చేయడంతో అధిక శాతం ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో సమయానికి విద్యార్థులు, ప్రయాణికులు కొందరు సకాలంలో గమ్యాన్ని చేరుకోలేకపోతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలు, విద్యార్థులకు ఆటో చార్జీలు భారంగా మారుతున్నాయి. విద్యార్థులకు పరీక్షల సమయాల్లో ఆటోలకు అధిక వ్యయం చెల్లించి ప్రయాణించాల్సి వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

ప్రయాణం.. అ'గమ్య'గోచరం

ముదిగొండ మండలంలోని యడవల్లి, మాధాపురం, మేడేపల్లి, పమ్మి, వల్లాపురం, గంధసిరి, పెద్దమండవ గ్రామాల నుంచి సమీప గ్రామాలకు ఆటోలు, సైకిళ్లపై వచ్చి అక్కడ నుంచి బస్సుల్లో కళాశాలలకు వస్తున్నారు. పెద్దమండవ, వల్లబి, గంధసిరి నుంచి బస్సులు ఉన్నా.. సకాలంలో రాకపోవడంతో విద్యార్థులు తరగతులకు ఆలస్యంగా హాజరవుతున్నారు. ముత్తారం, వనంవారికిష్టాపురం, వల్లాపురం గ్రామాల నుంచి 50 మంది విద్యార్థులు ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వస్తున్నారు. వల్లాపురం బస్సు సర్వీస్ పునరుద్ధరిస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. యడవల్లి నుంచి కళాశాలకు 20 మంది విద్యార్థులు వెళ్తుంటారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అధికారులు బస్సు సర్వీలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

రవాణా ఖర్చులు ఎక్కువ..



ప్రతీ రోజు ఆటోల్లో ముదిగొండ ప్రభుత్వ కళాశాలకు వెళ్లి వస్తున్నాం. దీంతో రోజూ రూ.60లు అవుతున్నాయి. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. బస్టాప్‌లలో గంటల కొద్ది వేచి ఉండాల్సి వస్తోంది. కళాశాలకు వెళ్లాలంటే రవాణా ఖర్చులే అధికంగా ఉన్నాయి.

– జ్యోతి, డిగ్రీ విద్యార్థిని, వల్లాపురం

సర్వీసులు పునరుద్ధరించాలి..



గతంలో మాదిరిగా బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి. గతంలో ఊళ్ల నుంచి నేరుగా కళాశాలలకు వెళ్లే వాళ్లం.. కానీ ఇప్పుడు సైకిల్ మీద వచ్చి బస్సు లేదా ఆటోలో ప్రయాణించాల్సి వస్తోంది. సమయానికి రాకపోతే ఆ రోజు ఇంటికి తిరిగి పోవాల్సి వస్తోంది.

– వేణు, ఇంటర్ విద్యార్థి, ముదిగొండ జూనియర్ కళాశాల

బస్సు సౌకర్యం కల్పించాలి..



గ్రామాల నుంచి బస్సు సర్వీసులు సక్రమంగా లేకపోవడంతో కళాశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకొని బస్సులు పునరుద్ధరించాలి. లేదంటే ఆటోలే దిక్కు.

– బిచ్చాల అన్వేశ్, విద్యార్థి సంఘం నాయకుడు, వల్లబి

పొంగులేటి సమక్షాన కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న శ్రీనివాసరెడ్డి

కల్లూరు రూరల్: కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన కల్లూరు మండలం పుల్లయ్య బంజరుకు చెందిన 50కుటుంబాలు గురువారం కాంగ్రెస్‌లో చేరాయి. ఆ పార్టీ నాయకుడు కొండూరి సుధాకర్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరగగా, శ్రీనివాసరెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెద్దబోయిన నర్సింహరావు, సాయి, పెద్దబోయిన వెంకి, బుర్రి వీరయ్య, కిష్టంశెట్టి కొండలు, మడిశెట్టి శ్రీను, బుర్రి కల్యాణ్, లక్ష్మణ్‌రావు, వెంకట్రామయ్య, జక్కు కృష్ణయ్య తదితరులు ఉండగా, కాంగ్రెస్ నాయకులు యాసా వెంకటేశ్వరావు, కాటేపల్లి కిరణ్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న దృశ్యం

మధిర: మధిర మార్కెట్ పరిధిలోని దెందుకూరు జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యాన గురువారం పత్తి కొనుగోళ్లు పారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ 8శాతం నుంచి 12శాతం వరకు తేమ ఉన్న పత్తిని తీసుకొస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో రావాలని తెలిపారు. కొనుగోలుదారుడు కొట్టే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పకడ్బందీగా సీస్ పరీక్ష నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ శ్యాంసన్

కొణిజర్ల: స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే(సీఏఈఎస్) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ మోదుగు శ్యాంసన్ సూచించారు. కొణిజర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఇన్వెస్టిగేటర్లు, హెచ్‌ఎంలకు గురువారం ఏర్పాటుచేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా 3, 6, 9వ తరగతులు చదువుతున్న 1,150 మంది బాలబాలికలు పరీక్ష హాజరవుతారని తెలిపారు. అనంతరం కోర్సు డైరెక్టర్ అబ్రహం పలు సూచనలు చేయగా కొణిజర్ల క్లస్టర్ హెడ్‌మాస్టర్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

బోనకల్: పంటలను ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సరిత సూచించారు. మండలంలోని బోనకల్, రావినూతల, ముష్టికుంట్ల, గోవిందాపురం(ఎల్), కలకోట, చినబీరవల్లిల్లో గురువారం పర్యటించిన ఆమె తెగుళ్ల నివారణ చర్యలు, విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. ఏఈఓలు ఎర్రగుంట సాధన, దారగాని కల్యాణి, మరీదు త్రివేణి, పండగ అనూష, మురికిపూడి తేజ, నాగినేని నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

చింతకాని: మండలంలోని చినమండవలో నిరుపేద కుటుంబానికి సేవాభారతి ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు రవికుమార్, చంద్రశేఖర్, రాంబాబు, సతీష్, వీరబాబు, వెంకటేశ్వర్లు, పుల్లారావు, ఏసోబు, రాము, అనిల్, తిరుమలరావు, తరుణ్, హరిబాబు, గోపాలరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



బోనకల్ : పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మల్లు నందిని

బోనకల్: రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచి కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని తెలిపారు. మండల కేంద్రంలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మధిర మార్కెట్ మాజీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావుతోపాటు గాలి దుర్గారావు, సూరంశెట్టి కిషోర్, అమరేసి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

భట్టిని మరోసారి గెలిపించాలి..

ఎర్రుపాలెం: కాంగ్రెస్ మధిర ఎమ్మెల్యేగా మల్లు భట్టి విక్రమార్కను మరోసారి గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి కోరారు. ఎర్రుపాలెంలో గురువారం వారు మాట్లాడగా నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, సూరంశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథానికి పూజలు..

ముదిగొండ: మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 4నుంచి ముదిగొండ మండలంలో ప్రచారం చేయనున్నారు. ఈసందర్భంగా ప్రచార రథానికి యడవల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం పూజలు చేయించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లుతో పాటు కందిమళ్ల వీరబాబు, వల్లూరి భద్రారెడ్డి, పందిరి అంజయ్య, మట్టా బాబురాంరెడ్డి, జెట్టి వినోద్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

శబరిమలైకు ప్రత్యేక బస్సులు

వైరా: శబరిమలై యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం అద్దె ప్రతిపాదికన బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఎస్.దేవదానం తెలిపారు. వైరాలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆర్‌టీసీ 700కు పైగా కొత్త హైటెక్ బస్సులను సమకూర్చుకుందని చెప్పారు. ఈమేరకు భక్తులు శబరిమలకు బస్సు బుక్ చేసుకుంటే ఐదుగురికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ బస్సులు బుక్ చేసే గురుస్వామికి ప్రయాణ రోజులకు రోజుకు రూ.300 చొప్పున పారితోషికం ఇవ్వనున్నట్లు చెప్పారు. వివరాల కోసం 73828 58498, 99592 25961 నంబర్లలో సంప్రదించాలని డీఎం సూచించారు.

నేడు కరెంట్ కోత

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి సెక్షన్ పరిధి గౌరిగూడెం 33 కేవీ ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కోసం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శరత్‌బాబు తెలిపారు. ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాజీవ్‌నగర్, సర్వారాయ, గౌరిగూడెం, రేజర్ల ఫీడర్లు, సదాశివునిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని తుంబూరు, నారాయణపురం, సదాశివునిపాలెం ఫీడర్లలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

తల్లాడ: తల్లాడ సబ్ స్టేషన్ పరిధి అన్నారుగూడెం, బిల్లుపాడు గ్రామాల రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యాన ఏడీఈకి గురువారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పదిహేను రోజులుగా పగటి పూట మాత్రమే కరెంట్ సరఫరా చేస్తుండడంతో పంటలకు నీరందడం లేదని తెలిపారు. నాయకులు తేజావత్ బాలాజీనాయక్, గాదె కృష్ణారావు, కొనకంచి మల్లారెడ్డి, కొమ్మినేని రామారావు, దీవెల సీతారాములు పాల్గొన్నారు.

అన్నదానం



భిక్ష చేస్తున్న మాలధారులు

పెనుబల్లి: మండలంలోని అయ్యప్ప దీక్షదారులకు అన్నదానం(భిక్ష) ప్రారంభమైంది. దాతల చేయూతతో అయ్యప్ప ఆలయ నిర్మాణ, అన్నదాన కమిటీ ఆధ్వర్యాన గురువారం ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. గురుస్వాములు పామర్తి శ్రీనివాసరావు, పుల్లూరి నరేష్, పర్సా మల్లికార్జున్‌రావు, ఏ.శ్రీనివాసాచారి, వంశీ, కనకయ్య, ఆచంటి శ్రీనివాసరావు, వంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

40 మంది బైండోవర్

ముదిగొండ: శాంతిభద్రతల దృష్ట్యా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు 40మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. వీరిని గురువారం తహసీల్దార్ రామారావు ఎదుట హాజరుపర్చి సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు వేళాయె..

- లోపాలు ఉంటే నోటీసులు ఇస్తాం..
- సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి



పార్టీ ప్రతినిధులకు సూచనలు చేస్తున్న ఆర్‌ఓ

సత్తుపల్లిటౌన్: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు సత్తుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి వెల్లడించారు. ఆర్‌ఓ కార్యాలయంలో గురువారం ఆయన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై మాట్లాడారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్, అఫిడవిట్లలో లోపాలు ఉంటే నోటీసులు ఇస్తామని.. ఆతర్వాత మరోమారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెలవు రోజులు మినహాయించి ఈనెల 10వ తేదీ వరకు ఉదయం 11నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడించచారు. కార్యాలయానికి 200 మీటర్ల వరకు మూడు కార్లకు అనుమతి ఉంటుందని, 100 మీటర్ల వద్ద నుంచి అభ్యర్థితో పాటు నలుగురు మాత్రమే నడిచి రావాలని సూచించారు. డీఎస్పీ స్థాయి అధికారి బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఆర్‌ఓలు యోగీశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, గంటా ప్రతాప్, సాంబశివుడు, రవికుమార్, రాజుతో పాటు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆ కార్యాలయాలకు దారిమళ్లింపు..

సత్తుపల్లి రెవెన్యూ కార్యాలయానికి ఆనుకుని ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, సబ్‌జైల్, ఐకేపీ కార్యాలయాలకు వెళ్లే దారి మళ్లించారు. రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ఉండటంతో బారికేడ్లు ఏర్పాటుచేయగా, ఆయా కార్యాలయాలకు జలగం నగర్ మీదుగా దారి మళ్లిస్తామని అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఏసీపీ రామానుజం తెలిపారు.

వైరాలో ఏర్పాట్లు పూర్తి..



ఆర్‌ఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

వైరా: వైరాలో తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి బి.సత్యప్రసాద్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.వీ.శ్రీనివాస్ ఆధ్వర్యాన శుక్రవారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థితో పాటు కార్యాలయంలోకి నలుగురినే అనుమతిస్తామని తెలిపారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

ఎంపీ నామా, బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్



ప్రచారం రథంపై ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

కారేపల్లి: బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని పథకాలు అమలవుతున్నాయని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు వెల్లడించారు. వైరా నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌తో కలిసి కారేపల్లి మండలంలో ఎంపీ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే రాములునాయక్, అభ్యర్థి మదన్‌లాల్‌కు వివిధ గ్రామాల్లో ప్రజలు స్వాగతం పలకగా ఎంపీ మాట్లాడారు.కారు గుర్తుకు ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించడమే కాక కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, నాయకులు రావూరి శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, హన్మకొండ రమేష్, ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, కారేపల్లి మండలం కొత్తకమలాపురంలో నిర్మించిన మారెమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలను గురువారం నిర్వహించారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ హాజరై పూజలు చేయగా వేదపండితులు సురేష్‌శర్మ, నాగసాయిశర్మ పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్‌ఎస్‌దే విజయం..



సమావేశంలో మాట్లాడుతున్న కమల్‌రాజ్

ముదిగొండ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తుందని జెడ్పీ చైర్మన్, మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ ధీమా వ్యక్తం చేశారు. ముదిగొండలో సర్పంచ్ మందరపు లక్ష్మివెంకన్న ఆధ్వర్యాన గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేయని పనులకు కూడా తాను కేసీఆర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని ఆహ్వానించారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గతో పాటు పోట్ల ప్రసాద్, ఎర్ర వెంకన్న, పసుపులేటి వెంకట్, గడ్డం వెంకట్‌గౌడ్, పచ్చా సీతారామయ్య, బంకా మల్లయ్య పాల్గొన్నారు.

నాయకుల ఇంటింటా ప్రచారం

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు, రామన్నపాలెం గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మధిర బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ మేనిఫెస్టో పత్రాలు అందజేశారు. మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు మాట్లాడగా రామకోటేశ్వరరావు, మొగిలి అప్పారావు, కొండెపాటి సాంబశివరావు, చెన్నంరాజు పురుషోత్తంరాజు, షేక్ మస్తాన్ వలీ, ఇమాంసా, బాజీ, గుర్రాల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

ఏన్కూరు: నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని దిశా కమిటీ జిల్లా సభ్యుడు బాదావత్ బాలాజీ కోరారు. ఏన్కూరులో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4వ తేదీన మండలంలోని నాచారం నుండి బానోతు మదన్‌లాల్ ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఈసమావేశంలో నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, యంద్రాతి మోహన్‌రావు, పొన్నం హరికృష్ణ, పూర్ణకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురి చేరిక

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన మాదినేని రామనారాయణ ఆధ్వర్యాన కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు గురువారం వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షాన బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి మదన్‌లాల్ వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, నాయకులు మాదినేని రాము, కట్టా కృష్ణార్జునరావు, పసుపులేటి మోహనరావు, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత, డాక్టర్ కాపా మురళీకృష్ణ, బాణాల వెంకటేశ్వర్లు, భూమాత కృష్ణమూర్తి, మద్దెల రవి, బానోత్ సక్కుబాయి, షేక్ లాల్‌మహ్మద్ పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే దళితబంధు గుర్తొచ్చిందా?



సమావేశంలో మాట్లాడుతున్న రాగమయి

సత్తుపల్లిటౌన్: తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇవ్వడమే కాక దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఆతర్వాత హామీలన్నీ విస్మరించారని కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి విమర్శించారు. సత్తుపల్లిలో గురువారం ఆమె డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో దళితబంధు, బీసీ బంధు ప్రకటించి కోడ్ వచ్చిందంటూ అమలు నిలిపివేశారని ఆరోపించారు. తాజాగా సత్తుపల్లిలో జరిగిన సభలో సత్తుపల్లి జిల్లాపై సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎందుకు ప్రకటన చేయించలేదని ప్రశ్నించారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విషయంలోనూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు గర్హనీయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు నారాయణవరపు శ్రీనివాస్, ఎం.డీ.కమల్‌పాషా, నరుకుళ్ల అప్పారావు, నాగేశ్వరరావు, చెన్నారావు, మానుకోట ప్రసాద్, సందీప్, యూనిస్, భరత్ పాల్గొన్నారు.

దళితులపై ఇప్పుడెందుకు ప్రేమ?

సత్తుపల్లిరూరల్: కల్లూరు సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులపై ఎంతో ప్రేమ ఉన్నట్లు మాట్లాడారని, ఆ ప్రేమ ఇప్పుడే ఎందుకు పుట్టిందని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ ప్రశ్నించారు. సత్తుపల్లిలో గురువారం ఆయన మాట్లాడారు. దళితబంధు పథకాన్ని ఓట్ల కోసం తీసుకురాలేదని చెప్పిన సీఎంకు, హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయంలో ప్రవేశపెట్టిన విషయాన్ని మరిచిపోవద్దన్నారు. తెలంగాణలో దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ తానే పదవి చేపట్టి మోసం చేశారని ఆరోపించారు. నాయకులు కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, మందపాటి రవీందర్‌రెడ్డి, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, నాయుడు రాఘవరావు, బాషా నాయక్, నాగరాజు, మాగంటి శ్రీనివాసరావు, యంగల సురేష్, ఉదయ్‌కుమార్, ప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.